కథ

# ది గేమ్

• శ్రీ చిత్తూరి కోటేశ్వరరావు, ఐ.పి.ఎస్ •

"సర్......!"

బిత్తరపోయాడు ఇన్‌స్పెక్టరు హరీష్.

అతని చేతిలో రెపరెపలాడుతూ సస్పెన్షన్ ఉత్తర్వు.

"ఇ... ఈ ఆర్డర్... ఏమిటి సర్...?" తత్తరపడిపోయాడు.

"ఎందుకు సర్...?" ఏ మనడానికి అతనికి తోచడం లేదు.

ఏమి చేయాలో దిక్కు తోచని ఐ.సి.పి. ప్రకాష్‌నే చూస్తూ విషణ్ణవదనంతో నిలిచిపోయాడు హరీష్ చలించిపోతున్నాడు ఇన్‌స్పెక్టరు హరీష్.

ఐ.సి.పి. ప్రకాష్ ఇబ్బందిగా కదిలాడు.

పదిహేను సంవత్సరాల క్రితం పోలీస్ శాఖలో చేరాడు హరీష్. రెండేళ్ళ క్రితమే ఇన్‌స్పెక్టరుగా ప్రమోషన్ వచ్చింది.

ఇన్నేళ్ళ సర్వీస్‌లో కనీసం ఒక్క వార్నింగ్ మెమో కూడా పై ఆఫీసరునుంచి అతను అందుకోలేదు. డ్యూటీ ఓరియంటెడ్ అధికారి పేరొందాడు.

"ఇంటికి వెళ్ళి భార్య బిడ్డలకు తన ముఖాన్ని ఎలా చూపించాలి? తల్లిదండ్రులకు ఏమని చెప్పాలి? తమ్ముళ్ళను చెల్లాయిని ఎలా...' ఆలోచనలతో సతమతమైపోతున్నాడు హరీష్.

●●●

సస్పెన్షన్‌లో వున్నప్పుడు వచ్చేది సగం జీతమే!

●●●

ఇంత పెద్దకుటుంబానికి తనే ఆధారం. వీరందరినీ ఎలా పోషించాలి?

సస్పెన్షన్‌లో వున్నప్పుడు వచ్చేది సగం జీతమే.

..

హరీష్‌ది లోయర్ మిడిల్‌క్లాస్ కుటుంబం. తండ్రి రాఘవయ్యగారు ఉపాధ్యాయ వృత్తిలో పైసాకు పైసా పొదుపుగా వాడుకుంటూ పిల్లలను క్రమశిక్షణతో పెంచి పెద్దచేసి, విద్యాబుద్ధులను చెప్పించారు ఆయన వారికి ఇవ్వగలిగిన, ఇచ్చిన ఆస్తి అదే రిటైర్ అయ్యాక కాలక్షేపం పేరు చెప్పుకుని కొడుకుకు చేదోడు వాదోడుగా వుండడం కోసం ఆ వృద్ధాప్యంలో సయితం సినిమాహాలులో బుకింగ్ క్లర్క్‌గా పనిచేస్తున్నాడు.

"సరే... స్టే ఆర్డరు తెచ్చుకోగల ఆర్థిక స్తోమతు నాకు లేదు. ఈ సస్పెన్షన్ ఆర్డరులోని అభియోగాల సారాంశం మీకు తెలుసు సర్! మీరంటే నాకెంతో గౌరవం. మీకు సర్వధా విధేయుడినే. కాని, ఒకే ఒక్క మాట చెప్పండి సర్... నేను ఉదయం చేసిన పని తప్పంటారా? దాని పర్యవసానం కాదా ఈ సస్పెన్షన్...?" గుడ్లనీరు గుడ్ల కుక్కుకుంటూ గాద్గదికంగా ప్రశ్నించాడు హరీష్.

ప్రత్యుత్తరం ఇచ్చే స్థితిలో లేడు ఐ.సి.పి. ప్రకాష

...

"మీతో మాట్లాడడానికి ఫోన్ ద్వారా చాలా సార్లు ప్రయత్నించాను సర్! మీరు కమీషనరుగారి దగ్గరున్నారు సర్. మీ సలహా తీసుకుని వుంటే..." మాటలు పెగలడం లేదు హరీష్‌కు. అతని హృదయక్షోభ అంతా ఇంతా కాదు. అతనికి జరిగింది గుర్తుకు వస్తున్నది.

గతరాత్రి అతని పాలిట కాళరాత్రి.

ఇన్‌స్పెక్టరు హరీష్ నైట్ రౌండ్స్‌లో వున్నాడు.

ఒక అజ్ఞాత వ్యక్తి ఫోన్.

"ఆకాష్ చంద్ర" బిల్డింగ్స్‌లో గాంబ్లింగ్, ప్రాస్టిట్యూషన్ పెద్ద ఎత్తున జరుగుతున్నాయిమరీ కడచిన మూడు రోజులుగా అక్కడ అల్లరి ఆగడం మితిమీరిపోయాయి. కాంప్లెక్స్‌లోని ఇతరులకు ప్రశాం

తతకు భంగం కలుగుతున్నది... ఇదీ ఆ ఫోన్ కాల్ సారాంశం.

వెనువెంటనే దాడిచేశాడు ఇన్ స్పెక్టరు హరీష్ ఫోన్ వార్త నిజమే!

'సెర్చ్ వారంట్ వుందా?'

'అరెస్టు వారెంట్ వుందా?'

పోలీసులను చూచి పారిపోవడం అటుంచి, ఇన్ స్పెక్టరును నిలదీశారు వాళ్ళు.

'గాంబ్లింగ్ యాక్ట్ నిబంధనల మేరకు ఒక పోలీస్ అధికారి ఎవ్వరి నైనా అరెస్టు వేయవచ్చు. ఎక్కడకైనా ప్రవేశించవచ్చు!' అని సూటిగా చెబుతూనే ఇన్ స్పెక్టరు హరీష్ అందరినీ కలయ జూశాడు.

మొత్తం పదిహేను మంది పేకాట పరిధిలో వున్నారు. వీళ్ళలో పదిమంది మహిళలే! హై క్లాస్ లేడీస్! పైగా లిక్కర్ బాటిల్స్—

●●●

**మరుసటి ఉదయాన్నే ఆలోచిస్తూ స్టేషన్‌లో కూర్చున్నాడు హరీష్.**

●●●



వాళ్ళ మధ్యనే స్థానిక శాసనసభ్యుడు వున్నాడు.

ఎం.ఎల్.ఏ.గుర్రుగా చూశాడు ఇన్ స్పెక్టర్‌ను మత్తుగా అడిగాడు.

"ఎందుకొచ్చావ్ ఇక్కడికి? ఎవరు రమ్మన్నారు నిన్ను? నేనిక్కడ ఉంటానని తెలియదా? నువ్వు ఈ సిటీకి వచ్చి ఎంతకాలమైందివా విషయం తెలియదా? నేనుండగా ఇక్కడకు అడుగు పెట్టడానికి నీకెంత ధైర్యం? కేసుపెట్టు నీ సంగతి తేలుస్తాను!"

ఇన్ స్పెక్టరు హరీష్ అతనిని గాని అతని మాటలనుగాని అసలు పట్టించుకోలేదు. తన కర్తవ్యంలో తను నిమగ్నుడయ్యాడు.

అయితే, ఇన్ స్పెక్టరు హరీష ఆశ్చర్యపోవలసి వచ్చింది. రైడింగ్‌లో రెడ్ హేండెడ్‌గా వీళ్ళంతా పట్టు పడినట్టు పంచనామా పత్రం మీద సాక్షి సంతకం వేయడానికి అంత పెద్ద కాంప్లెక్స్‌లో ఒక్కరూ ముందుకు రాలేదు! ఫోన్ చేసిన అజ్ఞాత వ్యక్తి ఆచూకీ కూడా లేదు!

హరీష్ బయటకు వెళ్ళి తెలిసిన వ్యక్తి ద్వారా ఇరువురు సాక్షులను తీసుకువచ్చేప్పటికి ఫ్లాట్‌కు వ్రేలాడుతున్న తాళం వెక్కిరిస్తూ కనిపించింది...

మరుసటి ఉదయానే ఈ విషయాన్నే ఆలోచిస్తూ స్టేషన్‌లో కూర్చున్నాడు ఇన్ స్పెక్టరు హరీష్ సరిగ్గా అప్పుడు సబ్—ఇన్ స్పెక్టరు ఆరుగురు యువకులను తీసుకువచ్చాడు. పేకాట ఆడుతూ పట్టుబడ్డారు వాళ్ళు.

ఆ యువకులు గ్రాడ్యుయేట్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్లు, మెడికోస్, ఉడ్.బి.ఇంజినీర్లు, కాలక్షేపం కోసం ఒక చోట చేరిన ఆ మిత్ర బృందం డబ్బులు లేకుండా రమ్మీ ఆడుకుంటు పట్టుబడ్డారు.

తాముచేసిన పని తప్పేనని, ఇంకెప్పుడూ ఆడమని, వదిలేయమని క్షమించమని యువకులు కోరుకున్నారు.

యువకుల నిజాయితీ, వినమ్రత హరీష్‌కు నచ్చింది.

కాని ఎస్.ఐ. వదల్లేదు. ఆ యువకుల జేబులలోని డబ్బులే తీసి, ఆ డబ్బుతో పేకాట ఆడుతున్నట్టు కేసు బనాయించాడు.

హరీష్ జోక్యం చేసుకుని ఎస్.ఐకి సర్ది చెప్పి యువకులను మందలించి పంపివేశాడు. వారి డబ్బు వారికి తిరిగి ఇప్పించాడు.

నాటి సాయంత్రానికే సస్పెన్షన్ ఆర్డర్ అందుకున్నాడు ఇన్‌స్పెక్టరు హరీష్.

"ఎంతో భవిష్యత్తుగల యువకులను నిజాయితీగల యువకులను, ఉదయం వదిలిపెట్టించినందుకా లేక రాత్రి ఎం.ఎల్.ఎ ఫ్రెండ్స్ మీద రైడింగ్ చేసినందుకా నాకు ఈ సస్పెన్షన్ సర్? ఏం నగరం, ఏం ఉద్యోగం సార్ ఇది? ఏదో ఒకసాకు చూపి నన్ను శిక్షించడం తగునా సర్? దీనివల్ల నేను మానసికంగా ఎంత కుమిలి పోతున్నానో, ఆర్థికంగా నా కుటుంబం ఎంత నష్టపోతున్నదో ఎవ్వరైనా గుర్తించారా సర్? నిజాయితీకి ప్రతిఫలం శిక్షను అనుభవించడమే నంటారా సర్? నా బాధను ఎవరికి చెప్పుకోను? నాకు ఎవరు న్యాయం చేస్తారు?

"డిపార్ట్‌మెంటులో నాకు తొలి నుంచి అన్యాయం జరుగుతూనే వస్తున్నది సర్! అన్ని శిక్షణా కార్యక్రమాలలోను నేను ఫస్ట్ రేంక్‌లో ఉత్తీర్ణుడనవుతూ వస్తున్నాను. నాకు ఇవ్వవలసిన గుర్తింపును ఇవ్వడం లేదు సరికదా పుష్కర కాలంపాటు అనామకుల పోస్టులలో పడవేసి నా బంగారు భవిష్యత్తును భ్రష్టు పట్టించారు సర్...."

"నాకు పై దిక్కు అంటు ఎవరూ లేరు సర్! నన్ను నన్నుగా మీరొక్కరే గుర్తిస్తున్నారు సర్. నా కష్టనిష్ఠూరాలను ఎవరితో అయినా చెప్పుకుందామనుకున్నావారు కనీససానుభూతిని కనబరచరు సరికదా మరి నాలుగు రాళ్ళు రువ్వుతారు సర్. రేపు డిపార్ట్‌మెంటల్ ఎంక్వయిరీలో మీరయినా...'

బొంగురుపోయిన రుద్ధకంఠంతో మరి మాట్లాడలేక, కన్నీరు తుడుచుకున్నాడు ఇన్‌స్పెక్టరు హరీష్.

భారంగా నిట్టూరుస్తూ లేచాడు ఎ.ఎస్.పి. ప్రకాష్ నిదానంగా అన్నాడు.

"నీకు సహాయం చేయాలన్నా చేయలేను మిస్టర్ హరీష్! నన్నే అసమర్థుడంటూ ముద్ర వేస్తున్నారు. నీ గురించి వాదించలేను, చేతులు కాల్చుకోలేను... ఈ ఆటలో నువ్వు గాయపడ్డావే కాని, నేను ఓడిపోయాను ఇన్‌స్పెక్టర్! మన ప్రత్యర్థి గెలిచాడు. దిస్ ఈజ్ ఆల్ ద గేమ్ మై బోయ్ ... ఎస్... ద గేమ్..." ●



## 'సెక్సీ'గా మారుతున్న జూహీ

లుటేరే చిత్రంలో జూహీచావ్లా అంగాంగ ప్రదర్శనతో ప్రేక్షకులను ఉక్కిరిబిక్కిరి చేసింది. ఆమె మొదట్లో మడి కట్టుకు కూర్చోవటం వల్ల ఎన్నో చిత్రాలు అపజయం మయ్యాయట. 'లవ్ లవ్ లవ్' చిత్రంలో ఆమె స్విమ్మింగ్ డ్రెస్ వేసుకోవాల్సి వస్తే ఏడ్చిందట. ఈ తరువాత వాటికి అలవాటు పడి సి.ఐ.డి. చిత్రంలో ఉత్తేజకరమైన డాన్స్‌తో ఉర్రూతలూగించిందట. అలా ఎదిగి ఎదిగి ఈనాడు గ్లామరస్ సెక్సీ నటిగా పేరుపొందింది. ముఖేష్ భట్ చిత్రం 'బందీష్'లో ఆమె ఇంతకుముందు ఎవ్వరూ చూపని అందాలను చూపించబోతోందట...


### అపూర్వశక్తిగల సిద్ధ ఉంగరం

**1000 రూ.లు బహుమతిగా పొందండి**

**అన్ని పనుల విజయం మీదే**

ఈ ఉంగరాన్ని ధరించినా, మీ దగ్గరుంచుకొన్నా, తప్పిపోయిన స్త్రీ పురుషులెవరినైనా సరే మీరు గుర్తించి, వారిని మీ దగ్గరకు రప్పించుకోగలరు. కోరుకున్న వివాహం, వ్యాపార లాభం, మొదటి తరగతి పరీక్షల ఉత్తీర్ణత, కోర్టు లావాదేవీల విజయం, అధికారులందరు మీ ఆధిపత్యం ఉండుట, కోరుకున్న విధంగా సంతాన లాభం, కోరుకున్న అన్ని పనుల విజయం. ఈ తాంత్రిక ఉంగరం యొక్క మహిమ తరగదు. దీనిని మీ పేరుమీద సరైన సమయం తయారు చేయబడును. వెంటనే ఆర్డరు ఇవ్వండి. మామూలు ఉంగరం ఖరీదు రూ. 51/-, ప్రత్యేకమైనది రూ. 101/-, ప్రత్యేకమైన శక్తిగలది రూ. 151/-(24 గంటల మీకు ఫలితాన్ని ఇవ్వగలదు) ఒకసారి ప్రయత్నించండి. ఇది అబద్ధమని నిరూపించినవారికి రూ. 1,000/- బహుమతి ఇవ్వబడును.

AMBIKA ASHRAM (B/93)
P.O. Maira Barith (Gaya)